# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూలస్తంబాలు.

**–సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల జులై 18 (వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజె (ఐజేయు) ఎన్నికల్లో విజేతలను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ హైదరలీ సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్ కోరేపు రాజ్ కుమార్ చింత నరేశ్ టిన్యూస్ మనోజ్ మహిళాజర్నలిస్టు సాకేత తదితరులను సన్మానించి వారి సేవలను హరి ఆశోక్ కుమార్ కొనియాడారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టాలని ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు తమ అసోసియేషన్ జర్నలిస్టులను సన్మానించిన సీనియర్ సిటీజన్స్ సంఘం అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కౌన్సెలింగ్ అధికారి పిసి హన్మంత రెడ్డి ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ యూసుఫ్ యాకుబ్ హుస్సేన్ కస్తూరి శ్రీమంజరి గంగం జలజ రాధ తదితరులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు.

జగిత్యాల జులై 18 (వుదయం ప్రతినిధి) టియాడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నికైనట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్ కోశాధికారిగా కటుకం రాజేశ్ ఉపాధ్యక్షులుగా కాటం నాగారాజు నేరెళ్ల సుభాష్ కనుక సంజీవ్ కల్వకొట చంద్ర ప్రకాశ్ అర్గనైజింగ్ సెకరెట్రీగా తోకల పవన్ గాంధారీ రాజేంధర్ సామల్ల శ్రీనివాస్ బొద్దురి సతీష్ లను ఎన్నుకొన్నారు అలాగే సహాయ కార్యదర్శులుగా యండీ సాజీద్ గంట శ్రీనివాస్ నోముల నర్సింహారెడ్డి ఎండీ హైమద్ ప్రచార కార్యదర్శులుగా రుద్ర రాంప్రసాద్ శికారి గోపి సంయుక్త కార్యదర్శులుగా నాంద్యాడపు శ్రీనివాస్ బెజ్జారపు నవీన్ కార్యవర్గ సభ్యులుగా జిల్లా శ్రీనివాస్ అడేపు ఆశోక్ వేముల పరంధాం ఎండీ ఫిరోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు

# అయిజ పట్టణంలో 17వ వార్డుని సందర్శించిన

**–బిజెపి పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి**



అలంపూర్ జూలై 18(వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, ప్రజలతో కలిసి 17వ వార్డుని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీ పరిధిలోని మురికి నీటి కాలువలు లేకపోవడం వల్ల మురికి నీరు నిలిచిపోయి, అక్కడ దోమలు అధిక సంఖ్యలో పెరుగుతున్నవి. దీని వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఇది ప్రజారోగ్యానికి పెను ప్రమాదం అని అన్నారు. దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు ఫాగింగ్ చేపట్టాలని కోరారు. మురికి నీరు నిలవకుండా సరైన కాలువలు, డ్రైనేజీలు నిర్మించాలని అన్నారు. ప్రజలకు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించాలి. ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలు కప్పివేయడం వంటి చర్యల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు. ముళ్లకంచెలు ఏపుగా పెరగటం వల్ల, విష సర్పాలు సంచరిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం అత్యంత అవసరమైన విషయంమని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అయిజ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరేష్ గౌడ్, నాయకులు డిష్ విజయ్, వెంకటేష్, ఎన్.రాజు, వినోద్, ఆనంద రాజు, రసూల్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**–ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జులై18(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఆజంనగర్, గొల్లబుద్దారం గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆజంనగర్ గ్రామంలో రూ.10 లక్షలతో శ్రీ శివ కేశవస్వామి దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లబుద్దారం రూ.50 లక్షలతో శ్రీ రామాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబుద్దారంలో మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రామాలయంలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు.

# రాజ్యసభ ఎంపీ నిధుల ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు.

**–వాటర్ ప్లాంట్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మోడల్ స్కూల్ లలో భారత రాష్ట్ర సమితి పార్టీ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు 4 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ప్లాంట్ లను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లెక్చరర్ లు మోడల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

**–మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



జయశంకర్ భూపాలపల్లి జులై 18(వుదయం ప్రతినిధి) అధైర్య పడొద్దని అండగా ఉంటానని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలురూ బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు శుక్రవారం కాటారం మండలం లో పలు కుటుంబాలను పరమశించారు కాటారం మండలం గారేపల్లి గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు తైనేని సతీష్ కాలు ఫ్యాక్చర్ కాగా వారిని, చెవి సమస్య తో బాధపడుతున్న దేవర కొండ వెంకట్ స్వామి ని, ఎర్రగుంటపల్లి లో ఊరగొండ లింగయ్య కు ఇటీవల హార్ట్ బైపాస్ సర్జరీ జరుగగా వారిని, సబ్ స్టేషన్ పల్లి లో బట్టలశెట్టి సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారితోపాటు రోడ్డు ప్రమాదంలో గయపడ్డ బట్టు నవీన్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అదేక్రమంలో గారేపల్లి లో జాడి దుర్గయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మరియు ఏ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో కానిస్టేబుల్ గుంటి రమేష్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు మరోవైపు ఒడిపిలవంచ గ్రామంలో నిమ్మల సుధాకర్ కాలు కు ఇటీవల శస్త్ర జరుగగా వారిని పరామర్శించరు పోటు ప్రభాకర్ మరణించగ వారి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం గుమ్మలపల్లి గ్రామంలో కంకణాల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బాధితులు ఎవరు అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటానని బాధితులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఇసుక, మట్టిని అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలి

**–జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల జూలై 18(వుదయం ప్రతినిధి)ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మట్టిని అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల నిర్మాణం కొరకు కావలసిన ఇసుక మట్టి లభ్యతపై కమిటీ సభ్యులతో చర్చించడం జరిగినది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు అవసరమైన ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను, ఎనిమిది ట్రాక్టర్ల మట్టిని అందించి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ట్రాక్టర్ ఇసుకకు ర 100 రూపాయలు, మట్టికి 400 రూపాయలు చొప్పున వసూలు చేయాలన్నారు. వినియోగదారులు సంబంధిత తహసిల్దార్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సరఫరా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాల్సిందిగా, ప్రతి ట్రాక్టర్ పంపిణీకి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు చేసి,తగిన రికార్డులను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అవసరమైన ఇసుక, మట్టి వంటి నిర్మాణ సామాగ్రిని లబ్ధిదారులకు కనిష్ట ధరలకు అందజేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఈ వనరులను వినియోగించుకొని, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఏ.డి. మైన్స్ వెంకట రమణ, డిపిఓ నాగేంద్రం, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్,మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి, భూగర్భ జల శాఖ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి అక్బర్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో ఎరువుల దుకాణాలు తనిఖీ




మధిర జూలై 18 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలోని మధిర, మడుపల్లి, నిదానపురం, సిద్దినేనిగూడెం గ్రామాల్లోని వివిధ ఎరువుల దుకాణాలను ఏడిఏ మధిర విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల డీలర్లు స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

# టూ వీలర్ ఢీకొని ఒకరు మృతి నలుగురికి గాయాలు.

**–మృతుని భార్య వాంకుడోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు.**

**–ఎస్ఐ సిహెచ్ రఘుపతి.**





ఖానాపురం జులై 18 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట శివారు అయినపల్లి గ్రామంలోని తీజ్ పండుగని అంగరంగ వైభవంగా నిర్వహించుకుని సంగె%శీ% కాలువలో నిమజ్జనం చేయడానికి ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి నుండి వెళ్తుండగా లక్ష్మీ గణపతి హెూటల్ సమీపంలోని నర్సంపేట నుండి బుధరావుపేటకు వెళున్న టూ వీలర్ వాహనము అతివేగంగ వచ్చి అదుపుతప్పి ఢీకొనడంతో వాంకుడోత్ వీరు (35) తీవ్ర గాయాలు కాగా వెంటనే నర్సంపేట ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని భార్య వాంకుడోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. మృతునితో పాటు మరో నలుగు గుగులోతు రమేష్, భూక్య బాలు, భూక్య మౌనిక, గూగులోతు గాయత్రిలకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మృతిని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఆరోగ్యకరమైన జీవనం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి జులై 18(వుదయం ప్రతినిధి) ఆరోగ్యకరమైన జీవనం కోసం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కళ్యాణి అన్నారు శుక్రవారం అంబటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలిమెల మండలంలోని పంకెన గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం లెంకలగడ్డ గ్రామంలో డాక్టర్ కళ్యాణి ఆధ్వరంలో వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి సంబందించిన ఉచిత మందులను పంపిణిచేసి క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచనలు చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలోని వాడలను సందర్శించి ఇండ్ల ఆవర్ణాల్లో ఉన్న చెత్త చెదారం, నీటి నిలువలను తొలగించడం ఎప్పటికి అప్పుడు నీళ్ళు నింపుకోవాలని కనీసం రెండు రోజులకు ఒక్కసారి అయిన డ్రమ్ములను కుండలను కడిగినింపుకోవాలని సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షా కాలంలో వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలి, పంట పొలం పనులకు వెళ్లే సమయంలో సరిపడా నీళ్ళు తీసుకువెళ్లాలని అన్నారు వాగులలో చెరువులలో నీళ్ళు త్రాగకూడదు, అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంటి పరసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలి ఇంటి పరసరాలు బాగుంటేనే వాడ బాగుంటుంది, వాడ బాగుంటేనే ఊరు బాగుంటుందని ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత గ్రామంలో ప్రతి ఒక్కరిపై ఉంటుందని అన్నారు ఏదేని అత్యవసర ఆపద సమయంలో108 ప్రభుత్వ ఉచిత వాహనంకు సమాచారం అందించి వారి సేవలను వినియోగించుకోవాలని సూచనలు ఇచ్చారు. అదే విధంగా మీ గ్రామ వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మసూక్ అలీ తో పాటు సిబ్బంది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు.



పరకాల జులై 18(వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు తండ్రి బలవంతుల సదయ్య ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి , డా. సిరంగి సంతోష్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి,మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,దామెర మండలం అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్,ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ , బీజేవైఎం నాయకులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య ,రవ్వ శివప్రసాద్ మండల కార్యదర్శి వజ్ర రవి కుమార్, పోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి.

**–ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలన.**

**–జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు సూచనలు అందించాలని అధికారులకు సూచించారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి హౌసింగ్ పిడి ప్రసాద్ కథలాపూర్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



జయశంకర్ భూపాలపల్లి జులై 18(వుదయం ప్రతినిధి) కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ అధ్వర్యంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు.మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మహిళ మరణిస్తే 2 రుణ.మాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్ల దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంగంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.గోదాంలు, మిల్లులు, పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాల కు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని, మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిల్లలను బాగా చదిస్తారని వివరించారు. నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంగంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూమహిళా సంఘలాలలో సభ్యులుగా చేరాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పనులు, విద్యార్థుల కు యూనిఫామ్స్ కుట్టు పనులు, 6 ఇందిరా మహిళా శక్తి క్యాన్టీలు, మొబైల్ చేపల విక్రయ వాహనం, చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింపచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్,కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ రవి,మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఓట్లేసినోళ్లకు అండగా ఉండి ఆకలి తీర్చాలే ప్రజల గోస మంత్రికి పట్టదా

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి జులై 18(వుదయం ప్రతినిధి) ఓట్లు వేసిన ప్రజలకు అండగా నిలిచి వారి ఆకలి తీర్చాల్సిన బాధ్యత నాయకుడిపై ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. రెండు మూడు రోజులుగా యూరియా కోసం లైన్‌లో నిల్చుంటున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలను, సమస్యలను ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినా స్పందించడం లేదన్నారు. ఇంత పెద్ద సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న వ్యవసాయకూలీలు, రైతులు, కార్మికులు మూడు ఓట్లు ఉన్న మీ కుటుంబాన్ని అనేక మార్లు ఆదరించి అవకాశం కల్పించినా మా గురించి ఆలోచన చేయడం లేదని చెప్తన్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు, ఎప్పుడుఓట్లు వచ్చినా కాటారం మండల ప్రజలకు ఎమ్మెల్యే కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తున్నారని, మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజల గోస మంత్రికి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. అధికారం, మంత్రి పదవి వచ్చేందుకు కారణమైన కాటారం ప్రజల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడం మూలంగా ఇంకా పూర్తి స్థాయిలో వరి నాట్లు కాలేదని, ఈ సమయంలోనే రైతులు ఇలా క్యూలైన్‌లలో రోజుల తరబడి నిలబడితే నాట్లు పూర్తి అయితే ఇంకా పరిస్థితి ఎలా ఉంటుందోమంత్రి ఆలోచన చేయాలన్నారు. దేశంలో తమ కుటుంబానికే కోట్లు సంపాదించుకుని ప్రజలను గాలికివదిలేసే నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మంథని ఎమ్మెల్యే అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సీజన్‌లో రైతులకు పచ్చిరొట్టే విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే స్పందించి వరినాట్లు పూర్తయే సమయానికి రైతులకు సరిపడా యూరియను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జక్కు రాకేశ్, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అలంపూర్ ఏరియా హాస్పిటల్ ని సందర్శించిన

**-ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్**




అలంపూర్ జూలై 18(వు దయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా లోని అలంపూర్ చౌరస్తా వద్దగల వంద పడకల ఆసుపత్రిని శుక్రవారం ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సందర్శించారు. అక్కడి ఆసుపత్రి సిబ్బంది, వైద్యులతో చర్చించి వెంటనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కృషితో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పరిపాలనలో ఎలక్షన్ల కోసం ఒక పావుగా వాడుకున్న ఆసుపత్రి నేడు శిథిలావస్థకు చేరిందని ఎంతో మందికి వైద్య ఆరోగ్య సేవలందించాల్సిన ఆసుపత్రి ఇలా ఉండడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఆస్పత్రిలో అవసరమైన ఎక్విప్మెంట్, సిబ్బందిని వెంటనే నియమించాలని సంబంధిత మంత్రి దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అలంపూర్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని సంపత్ కుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలంపూర్ నియోజకవర్గంలో చేసుకొనే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ సయ్యద్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వినోద్ కుమార్, జోగులాంబ దేవాలయ కమిటీ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు, పదాధికారులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి.

**-జిల్లా సుపరింటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**-నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి.**
**-యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై సైబర్ నెరలపై చైతన్యాన్ని తీసుకురావాలి.**
**-వార్షిక తనిఖీల్లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి**



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) వార్షిక తనిఖీ లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ జిల్లా సపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పెండింగ్ కేసులు కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలన్నారు నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలన్నారు వర్షాల ప్రభావం వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు



పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందన్నారు అనంతరం సిబ్బంది తో మాట్లాడుత పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు ఈకార్యక్రమంలో డిఎస్పి రాములు మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మల్లాపూర్ ఎస్ఐ రాజు ఎస్ఐ లు అనిల్ చిరంజీవి రాజు నాయక్ శ్రీధర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తలతో సమీక్షా సమావేశం



అలంపూర్ జూలై 18(వుదయం ప్రతినిధి) రాబోవు స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అయిజ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శుక్రవారం అయిజ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజలకు మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 మించి ఇండ్ల వరకు సంపత్ కుమార్ సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని అన్నారు. అంతేగాక ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతులకు గిట్టుబాటు ధర, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజల గుండెల్లో ప్రజాపాలన ప్రభుత్వం జ్యోతిలా వెలుగుతుందని వారు తెలిపారు. అంతేగాక ఇంకా రాబోవు మూడున్నర సంవత్సరాలలో ప్రతి పేదవాడి ఆశయాల మేరకు కావలసిన అన్ని సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని కొనియాడారు. ఈ సమావేశం తో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం తో పాటు ఎన్నికల్లో బలోపేతానికి కావలసిన అన్ని హంగులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టి, రేవంత్ సర్కార్ను మరింత పటిష్టం చేయాలని నాయకులు ప్రజలు కార్యకర్తలకను ఉద్దేశించి ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మధు కుమార్, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాణమ్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మైనర్ బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ, సీనియర్ నాయకులు హనుమన్న, రాజు నారాయణ, కాజా, మహబూబ్ పాషా, దేవేంద్ర, పాండురంగ ,ఫిరోజ్, సాంబశివుడు బసవరాజు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, తిమ్మారెడ్డి భాస్కర్ గౌడ్ , రవీందర్,బడే సాబ్, ముఖ్యరన్న, గాల్ రెడ్డి, మహేష్ ,లాల్ గౌడ్, ఫిరోజ్, ఆంజనేయులు , మేస్త్రి బాలరాజు, బాలరాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళికా మాత ఆలయంలో దుర్గా అమ్మవారికి బోనాల సమర్పణ



ధర్మపురి జులై 18(తెలంగాణ కిరణం విలేకరి): ధర్మపురి పట్టణంలోని కాళికా మాత ఆలయంలో దుర్గా మాత కాలనీ వాసులు పూజారి సంజీవ్ స్వామి ఆధ్వర్యంలో ప్రజలందరూ సుఖసంతోషా లతో,ఆయురా రోగ్యాలతో ఉండాలని మహిళలు సౌభాగ్యంతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కు లు చెల్లించుకున్నారు. అనంతరం సంజీవ్ స్వామి మాట్లాడుతూ ఆదిశక్తి, ముగురమ్మాల ములపు టమ్మా జగజ్జనని అయిన అమ్మవారు పురాణ కాలంలో వర్షాలు పడడానికి విషజ్వరాలు సోకినా, ఎలాంటి వ్యాధులు వచ్చినా తగ్గడానికి గ్రామ దేవతలకు బోనం సమర్పించేవారన్నారు. కానీ ఇప్పుడు అందరూ కలసి ఒకే బోనంలో బియ్యం పోసి బోనం వండి అమ్మవారికి ఆగ్రహానికి గురవుతున్నా రని,అలా జరుగకుండా ప్రతి ఇంటినుండి ఒక బోనం సమర్పించి అమ్మవారిని అనుగ్రహానికి పాత్రులు కాగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్యనాథ ఆలయ నిర్మాణానికి సహకరించండి

**-ఆలయ కమిటీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**



హనుమకొండ, జూలై 18(వుదయం జిల్లా ప్రతినిధి) : వైద్యనాథ స్వామి దేవాలయం నిర్మా ణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటి అధ్యక్షుడు భూనేటి కిషన్ రెడ్డి కోరారు. హనుమ కొండ ప్రెస్ క్లబ్ లో గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ సమీపంలోని పల్లగుట్ట రోడ్డు వైద్యనాథ స్వామి దేవాలయం మహత్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దాసానంద, శివ కృష్ణ, రేవంత్, హరిలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దిందా వాగుపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి అటవీ అనుమతులు.

**-సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.**

బెజ్జూర్ జూలై 18 (వుదయం ప్రతినిధి) చింతలమానేపల్లి మండలంలోని దిందా వాగు రోడ్ డ్యాం పరిసర ప్రాంతాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిందా వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం అటవీ అనుమతులు వచ్చాయని, వాతావరణం అనుకూలించగానే పనులు మొదలుపెట్టి త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ భవనంలో గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ జీవన్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు డోకే రాము, కుంచాల విజయ్, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ సర్పంచ్ నానయ్య, మాజీ ఎంపీటీసీలు రంగన్న, సుధాకర్, తుకారాం, బక్కుబాయి, అంకులు భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగుర్ల.



పరకాల జులై 18 (వుదయం ప్రతినిధి ): మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.

# స్మశాన వాటికకు కల్వర్టులు ఏర్పాటు చేయాలి.

**-నర్సింగరావు వినతి పత్రాన్ని అందజేసిన పూసల సంఘం నేతలు**



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ 11వ వార్డులో గల పూసల కులస్తుల స్మశాన వాటిక కొరకు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతూ శుక్రవారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మెట్పల్లి పట్టణానికి చెందిన పూసల కులానికి చెందిన వారని వృత్తిరీత్యా చిరు వ్యాపారం చేసుకొని జీవిస్తున్న మేము ప్రస్తుతం 22వ వార్డులో నివాసమై ఉన్నాము మా పూర్వీకుల నుండి 11వ వార్డు పరిధిలో మా యొక్క మాతృదేహాలకు స్మశాన వాటిక కేటాయించబడి ఉన్నది గత సంవత్సరం అధిక వర్షాలు చెరువు మత్తడి పొంగి మాస్మశానానికి వెళ్లకుండా పిల్ల కాలువ ఏర్పడి శవాలను స్మశానంలోకి తీసుకెళ్లడానికి రోడ్డు మార్గం లేక శవాలను స్మశానంలోకి తీసుకు పోవడానికి మోసే వారు నీటిలో ఉనికి తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది కావున రెండు కల్వర్టులు స్మశాన వాటిక వేయించి మాకు శవాలను తీసుకెళ్లడానికి ప్రభుత్వం ద్వారా కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు పూసల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టీవీఎం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కోన నరసింహారావు జన్మదిన వేడుకలు.

**-పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేసిన కోనా నరసింహారావు**



మధిర, జూలై 18 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కోన నరసింహారావు జన్మదిన వేడుకలు మధిర పట్టణంలోని తేళ్ళ వసంతయ్య మెమోరియల్ హైస్కూల్ ప్రాంగణంలోని టివిఎం వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రత్యేకంగా జానపద కళాకారుడు సామాజిక సేవకులు లంకా కొండయ్య కోనా నరసింహారావు పేరుతో పాడిన జానపద గేయం అందరిని అలరించింది. అనంతరం కోనా సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కోన కుటుంబం అంటేనే ఎన్నో తరాల నుండి ప్రజలకు సేవ చేసే ప్రత్యేకమైన సేవా తత్వం కలిగిన వారని అనుసరిస్తూ వారి జాడలు నడుస్తూ కోన సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ నెలకొల్పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమం చేయడం గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వెంకాయమ్మ, కురువేళ్ళ కృష్ణ, బివిఆర్, వేములపల్లి విశ్వనాథం, వల్లపోతు ప్రసాదరావు,చారు గుండ్ల నరసింహమూర్తి,కోన సుబ్బారావు, వెలగపూడి సురేందర్, దొడ్డ శ్రీనివాసరావు,లంక కొండయ్య,గొల్ల శ్రీనివాసరావు,కొత్త మాసు వెంకటేశ్వర్రావు,చలువాది వరుణ్,బాణాల శంకరాచారి,కాజా చక్రం తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



జన్నారం, జూలై 18 (వుదయం విలేఖరి) అటవీ ఆంక్షలతో ఉపాధి కరువయిపోయిందని సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి ఆవేదన వ్యక్తం చేశారు. జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతించాలంటూ ఆయన చేస్తున్న దీక్ష శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు జామ మసీదు కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఫిబ్రవరి నెలలో తీర్మానించిన ఉత్తర్వుల మేరకు భారీ వాహనాలను జన్నారం మండలం మీదుగా అనుమతించాలని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు కమిటీ అధ్యక్షుడు ఏం డి హుస్సేన్, ఉపాధ్యక్షులు సర్దార్ ఖాన్, సభ్యులు వసీం పటేల్, మినహాజ్, తబ్బు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలి.

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శివారులో గల కావేరి గార్డెన్లో శుక్రవారం కోరుట్ల మండలానికి సంబంధించిన 108 మంది లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని బిల్లుల విషయంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కలవకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తోట నారాయణ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటి వెంకట్రావు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమైన లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లింపు.

**-గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంఘం నేతలు.**



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణ చివారిలో గల మహాలక్ష్మి అమ్మవారికి డప్పు చప్పుల పోతరాజుల విన్యాసాల మధ్య బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు సంగు గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సంఘం పక్షాన అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించడం జరిగిందని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాంగు గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఓల్లాదపు లింబాద్రి ఏషమేని బొడ్ల రాజేందర్ పుప్పాల ఆత్మారం బొడ్ల రాహుల్ జెట్టి రూపేష్ బొడ్ల రాజేష్ లోలపు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ సబ్ సెంటర్ పనుల పరిశీలన.

**-పల్లె ప్రకృతి వనం సందర్శన.**
**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల జూలై 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను పరిశీలించి తాండ్రియాల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం నిధులతో 20 లక్షల నాణ్యత ఏమైనా పరిమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు అనంతరం తాండ్రియాల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం పరిశీలించి వనంలో పిచ్చి మొక్కలు గాని ముండ్ల పొదలు గాని ఉన్నట్లయితే వెంటనే తొలగించాలి పండ్ల మొక్కలను ఇంకా పెంచాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి ఈపిఆర్ఓ లక్ష్మణ్ రావు కథలాపూర్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా.

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**




కుత్బుల్లాపూర్, జులై 18,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించాగా అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాలలో జరగబోయే బోనాల పండగ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్సీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించిన సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోత్.



ఖానాపురం జూలై 18 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట శివారు అయినపల్లిలో గురువారం రాత్రి తీజ్ పండుగను ఘనంగా నిర్వహించుకుని సంగెశీ కాలువలో నిమజ్జనం చేయడానికి వెళుతున్న క్రమంలో ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై టూవీలర్ వహనము ఢీకొని తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందిన వాంకుడోత్ వీరు(35) మృతదేహానికి సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య సందర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా, నాయకులు కాస ప్రవీణ్, ఎస్.కె మౌలానా, రాము తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళ లబ్దిదారులకు కుట్టుమిషిన్ల పంపిణి.



కుత్బుల్లాపూర్, జులై 18,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ టీఎంఆర్ఈస్ జూనియర్ బాయ్స్ కళాశాల, హైదర్ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి ద్వారా మైనారిటీ మహిళ అర్హకులకు ఇంచార్జి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో (200) కుట్టుమిషిన్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఫ్రైడే ఫ్రైడే ఇంటింటికి పూల మొక్కలు పండ్ల మొక్కల పంపిణీ.

**-మున్సిపల్ కమిషనర్ టి మోహన్**



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వెంకట్రావు పేట గ్రామంలో ఫ్రైడే డ్రై డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు పూల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వెంకట్రావుపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవసరం ఉన్న పూల పండ్ల మొక్కలను అందజేయడం జరిగిందని కావలసినవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పూల పండ్ల మొక్కలను తీసుకెళ్లాలని తెలిపారు ఆ చెట్లను నాటి సంరక్షణ బాధ్యత ప్రజలు తీసుకోవాలని మెట్పల్లి పట్టణాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దుదామన్నారు డ్రైడే సందర్భంగా వాటిలలో వాడని కుండీలలో నీరు నిల్వ ఉన్నదానిని గమనించి మట్టి నీరును పారవోసి కుండీలను బోర్ల పెట్టించడం జరిగిందని తెలిపారు అలా నీరు నిల్వ ఉన్నచో లారా వ్యాప్తి చెంది దోమలు తయారై అనారోగ్యాల పాలవుతారని తెలిపారు ప్రజలు జాగ్రత్తలు తీసుకొని కుండీలలో నిలువ ఉన్న నీరును తొలగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ నరేష్ ప్రజలు ఆశ వర్కర్లు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల పేర్ల మీద చెట్లను నాటిన పిల్లలు.



మెట్ పల్లి జూలై 18 (వుదయం విలేఖరి) మా బడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి పడమరలో ఏకో క్లబ్లో ఏక్ పేడే మాకే నామ్ 2.0 లో భాగంగా పిల్లలు వారి తల్లితండ్రుల పేర్ల మీద బడిలో చెట్లను నాటారు వారి పేరు మీద ఒక సర్టిఫికెట్ కూడా వచ్చింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెట్టి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ వనమహోత్సవం ప్రాధాన్యతను వివరించారు తర్వాత ఆషాడమాసం గోరింటాకు మహోత్సవంలో భాగంగా పిల్లలచే గోరింటాకులతో చక్కగా అలంకరించుకోవడం జరిగింది ఈ ఉత్సవంలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ నాగమణి ఉపాధ్యాయురాలు పి శ్రీదేవి మేరీ పద్మ పి నాగన్న ఏ జ్యోతి ఏ భీమన్న చొప్పరి శ్రీనివాస్ ఏ లక్ష్మీలు పాల్గొని తెలంగాణ సాంస్కృతిలో భాగంగా ఆషాడమాసం ఆరోగ్య రిత్యా గోరింటాకు ప్రాధాన్యతను వివరించారు ఇందులో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఇందులో కొసమెరుపు ఏంటంటే ఉపాధ్యాయులు సొప్పరి శ్రీనివాస్ నాగన్న భీమన్నలు కూడా గోరింటాకు పెట్టుకోవడం విశేషం


# భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



మధిర జూలై 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండి తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి చలించి ఇల్లు లేని నిరుపేదల యొక్క కష్టాలు తీర్చాలని సదుద్దేశంతో ఆనాటి హామీలలో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500ఇళ్లను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధిర మండలం సిద్ధినేనిగూడెం సైదల్లిపురం గ్రామపంచాయతీలలో ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమాలను మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి సూరశీ శెట్టి నాగభూషణం, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ఎంపీడీవో వెంకటేశ్వర్లు,హౌసింగ్ ఏఈ అక్తర్ లు ముగ్గు పోసి పనులను ప్రారంభింపజేసినారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పాలనలో సొంతిల్లు నిర్మించుకుందామనుకున్నా పేదవాడి కలను కలగానే చేస్తూ కాలయాపన చేసి ఆనాటి ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలను మోసం చేసిందని కానీ నేడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేదవారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ గ్రామ గ్రామాన పండగ వాతావరణంలా ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజకార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగిందని ఇందుకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, సైదిలిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, నెల్లూరు కమలాకర్, సూరంశెట్టి రాము, నెల్లూరు విజయరాజు, కటికల కృష్ణారెడ్డి, రేగళ్ల పిచ్చిరెడ్డి, కొంగల వెంకటరావు, కొంగల వీరస్వామి తాటిపర్తి వెంకటేశ్వర్లు, కూరపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, జులై18 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల భవనంపై నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఎం ఈ ఓ మల్లేషం, ఎంపిఓ అనిల్ కుమార్, ఈఓ దివాకర్, ఎస్ ఓ కవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ డివిజన్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం.

**-డివిజన్లో 4171 నూతన కార్డులు.**

**-కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కార్డులు 9201.**



కోదాడ టౌన్ జూలై 18(వుదయం) కోదాడ నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ తో కలిసి పాల్గొని లబ్ది దారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోనె సన్నబియ్యం పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ జిల్లాలోనే జరిపించారని తెలిపారు. జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, పేద ప్రజలు రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూశారని, ఈ రోజు ఆ శుభ సమయం వచ్చిందని తెలిపారు. కోదాడ డివిజన్లోని 6 మండలాల్లోని కోదాడ ,చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, మండలాలలోని 174 చౌక దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందిఅని తెలిపారు. కోదాడ డివిజన్లో నూతన రేషన్ కార్డులు 4171 అర్హులైన పేదవారికి రావడం జరిగిందని ,అలాగే కొత్త కుటుంబ సభ్యుల పేర్ల నమోదు అయినవి 9201 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ,మీసేవ కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను విచారణ జరిపి అర్హులైన వారికి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూశారని గత ఏ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు ,తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఎల్లప్పుడూ కొత్త పథకాలను ప్రవేశపెడుతుందని దానిలో భాగంగా హుజూర్నగర్ నందు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా క్యాబినెట్ మంత్రులు ఆలోచించి హుజూర్నగర్ నందు సన్న బియ్యం పథకం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని , జులై 14 న సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి గ్రామం నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంత ఖర్చైనా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించాలని రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. రేపటి నుండి మండల కేంద్రాలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్య అని కోదాడ డివిజన్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఇండ్లు మంజూరైన కుటుంబాలకు నూతన బట్టలు కూడా పంపిణీ చేసి వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మోతె మండల తాసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ శైలజ, డిటి సూరయ్య, ఆర్ఐ రాజేష్ ,జగదీష్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో షీ టీమ్, భరోసా అవగాహన కార్యక్రమం.



బెజ్జూర్ జూలై 18 ( వుదయం ప్రతినిధి) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ ఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణలో రెబ్బెన మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఆసిఫాబాద్ షీ టీమ్ మరియు భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ ఏ.ఎస్.ఐ సునీత మాట్లాడుతూ. విద్యార్థినులకు ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి వాటిపై షీ టీం సభ్యులు రమాదేవి, శ్రీలత,స్వప్న లు వివరించారు. మహిళలు, విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన స్బుక్,వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు, విద్యార్థులు, పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసులకు నేరుగా సంప్రదించాలని, ఆసిఫాబాద్ షీ టీమ్ నెంబర్ 8712670564, కాగజ్ నగర్ షి టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ చరణ్ దాస్ మరియు ఉపాధ్యాయులు, పాఠశాల షీ టీం సభ్యులు బి.రమాదేవి, బి.శ్రీనివాస్, స్వప్న, భరోసా సభ్యులు ఎస్ శైలజ ఆర్ .విజయలక్ష్మి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాషాయం జెండా ఎగురవేయాలి.

**-బిజెపి మండల బూత్ కమిటీల పరిశీలన.**

**-బిజెపి బూత్ కమిటీల ప్రత్యేక ఇన్చార్జి బన్న ప్రభాకర్.**



ఖానాపురం జులై 18 (వుదయం ప్రతినిధి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేయాలని నాయకులకు కార్యకర్తలకు బిజెపి బూత్ కమిటీల ప్రత్యేక ఇన్చార్జి బన్న ప్రభాకర్ తెలిపారు. బిజెపి నాయకులతో కలిసి మండలంలోని భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలను బిజెపి బూత్ కమిటీల ప్రత్యేక ఇంచార్జి బన్న పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ అధ్యక్షుతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా బూత్ కమిటీల ప్రత్యేక ఇన్చార్జ్ పాల్గొని మాట్లాడుతు మండల పరిధిలోని 30 బూత్ కమిటీలను పరిశీలించడం జరిగిందిని తెలుపుతూ. ఆయా బూత్ అధ్యక్షులకు ఫోన్ ద్వార సంప్రదించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ విధంగా ముందుకు పోవాలి అనే అంశాలపై దిశ నిర్దేశం చేయడం జరిగిందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, ప్రధాన కార్యదర్శులు కాలకోటి సహదేవ్, అనుబతుల విజయ్, ఉపాధ్యక్షుడు మండవ నరేష్, నాయకులు శ్యామ మల్లారెడ్డి, కోరిటాల శ్రీనివాస్, బెల్లం రాజేందర్, షేక్ ఖలీల్, బానోతు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయాలి' - జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా: జూలై,18 (వుదయం ప్రతినిధి): కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న రెండు తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీకోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల అవసరాల గురించి హెచ్ఎం ఈర్ల సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలను పంపించాల్సిందిగా సంబంధిత ఏఈని కోరారు. ఈసారి ఎఫ్ఎల్ఎన్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్రావు, పీఆర్ ఏఈ పవన్, ఎంపిఓ అరిఫ్ హుస్సేన్, గ్రామ కార్యదర్శి షాయాబొద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, కొనుకటి శ్రీవాణి, బండారి స్రవంతి, ఇతర అధికారులు, పలువురు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ప్రాముఖ్యతను చాటిన విద్యార్థులు




నిజాంసాగర్, జూలై 18 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట మోడల్ స్కూల్/ కళాశాల లో బోనాల పండుగను విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో భాగమైన బోనాల పండగ ప్రాధాన్యతను తెలియజేయడంకోసం బోనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ దేవతారూపాలతో మరియు పోతురాజు వేశాలతో ఆకట్టుకోవడం చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల / కళాశాల ప్రిన్సిపాల్ కార్తీక సంధ్యా, వైస్ ప్రిన్సిపాల్ సాయిబాబు, రవిందర్ సార్ అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, జులై18 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల (ఇ/మీ) లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, జాడి పోచయ్య లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 పథకం క్రింద నివాసాలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలి

**-అక్కపెల్లి చెరువును సందర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.**





ధర్మపురి జులై 18(వుదయం విలేకరి): రైతులకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.శుక్రవారం ధర్మపురి అక్కపెల్లి చెరువును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా కొప్పుల. ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం లో ధర్మపురి దానితో పాటు తొమ్మిది గ్రామాల్లో దాదాపు 6 వేల ఎకరాలకు శాశ్వతంగా నీళ్ళు అందించే ఉద్దేశంతో ఆనాడు కెసిఆర్ గారి సహకారంతో 72 కోట్ల 10 లక్షల రూపాయలు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం మంజూరు చేసుకోవడం జరిగింది.లిఫ్ట్ ఇరిగేషన్ పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం లో నా హయాం లో ప్రారం భించడం జరిగింది.గోదావరి దగ్గర నీళ్ళు లిఫ్ట్ చేసుకోడానికి బావి పనులు దాదాపు పూర్తి చేసుకోవడం జరిగింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ లిఫ్ట్ పనులను పూర్తిగా ఆగిపోయాయని, ప్రస్తుతం ఈ అక్కపెల్లి చెరువులో నీళ్ళు పూర్తి అడుగంటిందని, గతం లో కెసిఆర్ గారి ప్రభుత్వంలో నిండు కుండ లాగా అటు గోదావరి, ఇటు అక్కపెల్లి చెరువు నిండు కుండల ఉండేదని గుర్తుచేశారు .దురదృష్టవశాత్తు వర్షాలు కురవక పోతే చెరువులకు ఈ నీళ్ళు రాకపోతే లిఫ్ట్ ద్వారా గోదావరి నుంచి నీళ్ల లిఫ్ట్ చేసి చెరువులు నింపడం జరిగింది, అంటే గోదావరి లో నీళ్ళు ఉంటే చెరువుల్లో నీరు ఉన్నట్లేనని, ధర్మపురి నియోజకవర్గం లో 14 లిఫ్ట ఇరిగేషన్ స్కీం లను మంజూ రు చేసుకోవడం జరిగింది. ఇవే కాకుండా చెక్ డ్యాం లు, బందం పల్లి మాటు, రోళ్ళవాగు ప్రాజెక్టు, ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ధర్మపురికి లక్ష ఎకరాలకు నీళ్ళు అందించుకోగలిగామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లిఫ్ట్ పనులే కాదు ఎక్కడి పనులు అక్కడి పనులు అక్కడ అస్తవ్యస్తంగా ఉన్నె ఎవరికి పట్టింపు లేదు. ధర్మపురి మండలం దమ్మన్న పేట గ్రామ రైతులు తనకు కలిసారని లిఫ్ట్ కు సంబంధించి ట్రాన్స్ఫార్మర్ చేరిపోయి, స్టాటర్లు కాలిపోయిన రిపేర్ చేసే దిక్కు లేదు, వేసిన నార్లు ఎండిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు, నార్ల సమయానికి ఈ పరిస్థితి ఉంటే, నాటు పెట్టిన తర్వాత పంటను రక్షించుకునే పరిస్థితి ఉంటుందా అని ప్రశ్నించారు.ఎస్సారెస్పీ లో 18 టిఎంసి లు నీళ్ళు మాత్రమే ఉన్నాయని, ఇందులో 10 టిఎంసి లు త్రాగునీరు కోసం సరిపోతుంది, గోదావరి లో నీళ్ళు ఇప్పుడు వదులుతారు పంటలను ఏ విధంగా కాపాడుతారని ప్రశ్నించారు. పంపు సెట్లు ఉన్న రైతులు మాత్రమే నాట్లు వేసు కుంటున్నారు ఇది దారుణమైన పరిస్థితి, ఎన్నో సంవత్సరాల కల ధర్మపురి వాసులది, తాగు సాగు నీళ్ళ కు శాశ్వతమైన పరిష్కారం కావాలంటే అక్క పెళ్లికి చెరువు లిఫ్టు పూర్తి కావాలి,ఈ లిఫ్ట్ పనులను పూర్తయితే ధర్మపురి, నాగారం, కమలాపూర్, బుద్దేశ్ పల్లె, నర్సయ్య పల్లె, కొరండ్లపల్లె గ్రామాలతో సహా మొత్తం 10 గ్రామాలకు ఆయకట్టు కు సాగు నీరు అందుతుంది.ఈ లిఫ్ట్ పై ఏ విధమైన శ్రద్ధ పెట్టకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలల నుండి గాలికి వదిలేసిందని అన్నారు ఇక్కడ మంత్రిగా బాధ్యతలు వహిస్తున్న లక్ష్మణ్ కుమార్ గారు వెంటనే స్పందించి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ మధ్య కాలంలో గొల్లపల్లి మండలం రందాముని పల్లె గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ చెడిపోగా 15 రోజులు అధికారుల కోసం ఎదురు చూసిన వారు స్పందించక పోవడం తో రైతులు వరి నారు ఎండిపోకుండా బిందెలతో నీళ్ళు పోసుకున్న సంఘటన చూశామని మాజీ మంత్రి గుర్తు చేశారు. లక్ష్మణ్ కుమార్ ఇక్కడ మంత్రిగా ఉన్నారు, ఇక్కడ ఆపద ఉన్న మీ పర్యవేక్షణ ఉంటుందని ప్రజలు అనుకుంటారు కానీ ఇక్కడ అలాంటి పరిస్థితి కనబడడం లేదని ఆయన అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మేడిగడ్డ పిల్లర్ రిపేర్ చేసి రైతులకు నీళ్ళు అందిస్తే ఎక్కడ కెసిఆర్ ఎక్కడ పేరు వస్తుందో అని రైతులను చంపుతున్నారని ఆరోపించారు.ఇప్పటికీ కూడా రిపేర్ చేసి లిఫ్ట్ చేసి చెరువులు నింపి రైతులకు నీళ్ళు ఇచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలో రై తులు ఆందోళనతో ఉన్నారని, వర్షాలు కురవడం లేదు, ప్రకృతి కరుణించి వర్షాలు కురిసి నీళ్ళు వస్తనే ఈ సారి పంటలు పండే అవకాశం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగిస్తే మాత్రం, అనతికాలం లోనే మీ తప్పుడు విధానాల వల్ల మూర?త్వం వల్ల, అవగాహన లేకపోవడం వల్ల, ఇరిగేషన్ పైన ఏమాత్రం అవగాహన లేకపోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు ప్రారం భం అయ్యాయి, యూరియా కోసం లైన్ లలో రైతులు నిలబడు తుంది న్నారు ఇవన్నీ పునరావృ తం అవుతున్నాయి, దీని కోసం కాదు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక వ్యవస్థ పూర్తిగా అస్తవ్య స్తం అయిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,సంగి. సత్తెమ్మ, అయ్యోరి రాజేష్, సౌల్ల. భీమ య్య,మహిపాల్ రెడ్డి, ఒడ్నాల మల్లేశం, పలిగిరి సత్యం, చుక్క. రవి,బీఆర్ ఎస్ మాజీ సర్పం చులు,మాజీ మున్సిపల్ కౌన్సిల ర్లు,రైతులు తదితరులు పాల్గొ న్నారు.

# కీ.శే.ఠాకూర్ బంగారమ్మ చిరస్మరణీయులు:

**-మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్.**



నర్సంపేట పట్టణ జులై 18(వుదయం విలేకరి): 21 డివిజన్ కు చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తి శేషులు ఠాకూర్ బంగారమ్మ హిందీ పండిట్ గా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ప్రజలందరికీ సుపరిచితులుగా, సౌమ్యురాలిగా ప్రజలందరి మనసుల్లో చిరస్మరణి యురాలుగా నిలిచిపోతుందని నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కొనియాడారు. నేడు అనారోగ్యంతో ఠాగూర్ బంగారమ్మ మృతిచెందగా వారి భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండం రతన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకేస అరుణ, కొంకిస కిరణ్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పెద్దపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ వేముల కట్టస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు 1000 డ్యూయల్ డెస్కులు పంపిణీ చేయడం జరిగింది.

**-సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.**

చింతలమానపల్లి బెజ్జూర్ జూలై 18 ( వుదయం ప్రతినిధి ) చింతలమానేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం వన మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారి సహకారంతో 1000 డ్యూయల్ డెస్కులు(బెంచీలు) పంపిణీ చేయడం జరిగిందని, మరో 1000 బెంచీలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు తీసిపోని విధంగా తయారు చేస్తామని తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంఈవో జయరాజ్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.